మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 1 ఫిబ్రవరి 2024 పేజీలు 8

పాలమూరు - న్యాయయాత్ర పేరుతో..

# పాదయాత్ర ప్రారంభం

- పాలమూరు జిల్లాను పదేళ్లుగా పాలకులు రాజకీయంగా వాడుకున్నారు
- మాజీ ఎమ్మెల్యే,సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి
- శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర కమరి మఠంలో ప్రత్యేక పూజలు
- మక్తల్ నియోజకవర్గంలో మూడు రోజులు పాదయాత్ర
- ఎమ్మెల్యే మక్తల్ వాకిటి శ్రీహరి, దేవరకద్ర మధుసూదన్ రెడ్డి, పేట పర్ణిక రెడ్డి







**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యక పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పాలకులు పాలమూరు జిల్లాను అభివృద్ధి పరంగా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు తప్ప జిల్లాను పట్టించుకోలేదని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశి చందర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రస్ఫూర్తితో మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి పాలమూరు పునర్జీవం కోసం పాలమూరు న్యాయయాత్ర పేరుతో చేపట్టిన 25 రోజుల పాదయాత్రను నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల కేంద్రం నుండి ప్రారంభమైంది. బుధవారం కృష్ణ మండల కేంద్రంలోని శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి కమరి మఠంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అధ్వర్యంలో పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,దేవరకద్ర మధుసూదన్ రెడ్డి,డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,వంశీ చందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలమూరు న్యాయయాత్ర జెండా ఊపి తొలి అడుగు వేసి ప్రారంభించారు. అనంతరం బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా యాత్రను సాగించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఈ జిల్లా ముదుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఘన విజయం సాధించుకున్నామని, మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ స్థానాలను గెలిపించుకున్ని జిల్లాను అభివృద్ధి చేసుకునే అవకాశం మనం దక్కించుకున్నామన్నారు. రైతులు, యువత, యువకులు, మహిళలు, ఉద్యోగులకు అందరికీ మేలు జరిగే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతో పాలమూరు న్యాయయాత్ర పేరుతో మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు

మిగతా 2లో

ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి

# సద్వినియోగం చేసుకోవాలి

- మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి
- రాష్ట్ర ఆబ్కారీశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండటానికి వయస్సుకు సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి కనీస వ్యాయామం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు పోలీస్ అధికారులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే మెదడు బాగా పనిచేస్తుందని తద్వారా మంచి విజయాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడ మైదానాలను ఏర్పాటు చేసి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, సైనికులు ప్రతి నిత్యం వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉంటారని అకుంఠిత కార్యదీక్ష వల్ల ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే చేరుకొని పరిష్కరిస్తారని కొనియాడారు. పోలీస్ సిబ్బందికి స్పోర్ట్స్ మీట్ పెట్టినందుకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ను అభినందించారు. ఆటల్లో ఆసక్తి, ప్రతిభ ఉన్నవాటిని గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఒలింపిక్‌లో పాల్గొనే స్థాయికి ఎదగాలని అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఒక్క పోలీస్ శాఖ మాత్రమే కాకుండా ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యాయామం, ఆటల పోటీలలో పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. జిల్లాలో విద్యా, వైద్యానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో

మిగతా 2లో

# శిల్పారామం వినియోగంలోకి తెద్దాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** శిల్పారామాన్ని వినియోగంలో తెద్దాం అనిమహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని శిల్పారామాన్ని బుధవారం సాయంత్రం పరిశీలించి ఆయన మాట్లాడారు. కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని ఖర్చుపెట్టి నిర్మించిన ఈ శిల్పారామం నిరుపయోగంగా ఉండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఏదైనా ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఎప్పుడూ ప్రజలు ఈ యొక్క శిల్పారామాన్ని సందర్శించే విధంగా కార్యక్ర మాన్ని రచించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ శిల్పారామానికి వైభవాన్ని తీసుకురావాలని, పట్టణంలో ప్రజలకు కూడా అన్ని రకాల సదుపాయాలు కల్పించడం ద్వారా ఆటవిడుపుగా ఉంటుంది అని, టూరిస్ట్ అట్రాక్షన్ ప్రదేశంగా మార్చేందుకు టూరిజం శాఖ మంత్రి, టెక్స్ టైల్స్ మినిస్ట్రీతో సంప్రదింపులు చేసి, శిల్పారామం ని ప్రాచుర్యంలోకి తీసుకువస్తా అని ఆయన చెప్పారు. పట్టణం మధ్యలో ఉన్న ఈ శిల్పారామాన్ని వృధా చేయకూడదని, పాఠశాలు కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు తక్కువ ధరకు అందించాలని టూరిజం శాఖ

మిగతా 2లో

# ఢిల్లీ పదవి కంటే ప్రజలతో ఎన్నుకోబడిన పదవే ముఖ్యం

- ఎంపీకి అడ్డొస్తే రాజీనామా చేస్తా - ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి కంటే ప్రజలతో ఎన్నుకోబడిన పదవే ముఖ్యమని టీపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్ష పాలన అందుతుందన్నారు, ఒక సామాన్యుడికి అర్థమయ్యే విధంగా మాట్లాడే చతురత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే ఉందన్నారు, కడ్తల్ నుండి కల్వకుర్తికి రావడం జరిగిందని ప్రజల నుండి మంచి స్పందన ఉందన్నారు, ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్న చందంగా ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అధిష్టానం బాధ్యతలు ఇచ్చినప్పటికీ, ప్రజల నుండి ఎన్నుకోబడిన పదవే ముఖ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు, నామినేటెడ్ పదవులు ఎన్ని ఇచ్చిన ప్రత్యక్ష ఎన్నికల పదవులే ముఖ్యమని ఉద్దేశంతోనే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుండి ఎంపీగా బరిలో ఉంటానని అందుకు అధిష్టానానికి దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు, నాగర్ కర్నూల్ ఎంపీ స్థానానికి కాంగ్రెస్ నుండి దాదాపు 12 మంది వరకు పోటీ పడుతున్నారన్నారు, ప్రజాస్వామ్యంలో ఎంతమందైనా పోటీ పడవచ్చని, సర్వేల ప్రకారమే టికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు, అందుకు సర్వేలు కూడా నాకే అనుకూలంగా ఉన్నాయన్నారు, క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన పదవులే ముఖ్యమన్నారు, ఒకవేళ నామినేటెడ్ పోస్ట్ అడ్డు వస్తే రాజీనామా చేసి అయినా, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తానని ధీమా వ్యక్తం చేశారు,

మిగతా 2లో

# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** పార్టీ కార్యకర్తలకి అన్నివిధాల అండగా ఉంటామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాతపాలమూరుకి చెందిన ఖాదరయ్య అనే కార్యకర్త రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా పార్టీ నుంచి వచ్చిన రూ. 2 లక్షల చెక్కును ఖాదరయ్య కుటుంబ సభ్యులకి బుధవారం పార్టీ కార్యాలయం లో అందజేశారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు. గ్రామ.. వార్డ్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తుందని.. ప్రస్తుత ఫలితాలు చూసి నిరాశ చెందవద్దని చెప్పారు. ప్రజల్లో ఇప్పటికే ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రారంభం అయిందని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఏమైనా కాపాడుకునేందుకు నాయకులు.. పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇంత పెద్దఎత్తున స్పోర్ట్స్ మీట్ జరగటం ఇదే తొలిసారి అని అందుకు జిల్లా ఎస్పీ ను అభినందించారు. ఇదేస్పూర్తితో రాబోయే రోజుల్లో ఇతర శాఖల సిబ్బంది క్రీడల్లో భాగస్వాములు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ మీట్ సందర్భంగా పాలుపంచుకున్న పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మంత్రి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర రావు, డి.ఎస్పీ మోహన్ కుమార్, సి.ఐ విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పదవి కంటే ప్రజలతో ఎన్నుకోబడిన పదవే ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణా నదికి జాతీయ హొదా కోసం, నంద్యాల, కర్ణాటక జాతీయ రహదారి, ఓఆర్ ఆర్ లను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇండస్ట్రీలు ఏర్పాటు చేస్తే యువకులకు ఉద్యోగ కల్పన వస్తుందని, అందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అధిష్టానంతో కొట్లాడైనా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానన్నారు, ప్రజల అండదండలతో ఉండి పనిచేస్తానని, సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు, నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో ఉండి పని చేయాలని కోరారు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అధికార ప్రతినిధి హొదాలో కల్వకుర్తికి వచ్చిన మల్లురవిని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తో పాటు నాయకులు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు ఏజాస్, నాయకులు బాలు నాయక్, హనుమ నాయక్, ఆశాదీప్ రెడ్డి, బొమ్మ ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## శిల్పారామం వినియోగంలోకి తెద్దాం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులకు సూచించారు. డిఇఓ ద్వారా పాఠశాల లకు ఆదేశాలు ఇస్తాం అని ఆయన చెప్పారు. అంతే కాకుండా వీలైనంత త్వరలో అన్ని కులవృత్తుల వారిని గుర్తించి, చేతివృత్తులు చేస్తున్న వారికి స్టాల్స్ ఏర్పాటు కోసం షాపులు కేటాయించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అలాగే ఫుడ్ కోర్ట్ లను ఏర్పాటు చేస్తే, ప్రజలు నిరంతరం శిల్పారామం సందర్శిస్తారని, రెగ్యులర్ స్టాల్స్ ఏర్పాటు కోసం కూడా అన్ని రకాల ప్రణాళిక లు సిద్ధం చేయాలని ఆయన టూరిజం శాఖ అధికారులకు సూచించారు. టూరిజం శాఖ ఏఈఈ ఎం. మదుసూధన్ రెడ్డిని మరియు మేనేజర్ పి. అమర్నాథ్ రెడ్డిని అడిగి శిల్పారామం గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్ రషీద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు : సర్పంచ్ వంగూరి నరసింహా రెడ్డి



**వీపనగండ్ల, మేజర్ న్యూస్** :ఐదేళ్లు పూర్తి చేసుకొన్న వీపనగండ్ల గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు సమావేశాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ వంగూరి నరసింహ రెడ్డి మాట్లాతు గ్రామం ఎంతో అభివృద్ధి జరుగాల్సి ఉందని ఒక పర్యాయంలోనే ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయడం తనకే కాదు ఎవ్వరికి సాధ్యం కాదన్నారు. గ్రామాల అభివృద్ధి రాజకీయంగా పాలించే రాష్ట్ర నాయకుల మీద ఆధారపడి ఉంటుందని ప్రతిఒక్కరు గ్రహించాలన్నారు. రాజకీయ కారణాల చేత గ్రామాన్ని గ్రామం చెందలేదు అన్న మాట వాస్తవం. పదవికాలం అయిపోయిన నేను పుట్టిన గ్రామానికి నన్ను రాజకీయంగా కాకుండా వారి కుటుంబ సభ్యునిగా చూసుకున్న ప్రతి ఒక్కరికి నేను ఏదోరకంగా సేవచేస్తూనే ఉంటానాన్నరు. పాలకవర్గాన్ని ఉద్యేశించి పలువురు మాట్లాడుతూ తాగునీటి సౌకర్యం పూర్తిగా కల్పించడం జరిగిందన్నారు. సర్పంచ్ పూర్తి స్థాయిలో పారిశుధ్య చర్యలాకై కృషి చేసిన నిధుల లేమి తో సాధ్యం కాలేదని రాబోవు రోజుల్లో పనులు జరిగి గ్రామం అభివృద్ధి జరుగుతుంది అని వారు అన్నారు. అనంతరం పాలక వర్గ సభ్యులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి. మండల కో ఆప్షన్ సభ్యురాలు మౌలాన్ బీ పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్. నాయకులు రవీందర్ రెడ్డి. బస్వరాజ్ గౌడ్. గోపి. మందాపురం రాజు. నక్క విష్ణు. కావాలిమహేష్. బాలపిర్. డిజే శివ ఉపసర్పంచ్. వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం: ఏఈ కొండన్న

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలో కొమ్ము చిట్టెమ్మ (40) మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఏఈ కొండన్న మృతురాలి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి బంధువులు ఏఈ కొండన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాదయాత్ర ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)



అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గంలో మూడు రోజులపాటు పాలమూరు న్యాయ పాదయాత్ర కొనసాగుతుందన్ని ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ప్రధాన సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేయబడతామని వంశీచందర్ రెడ్డి చెప్పారు. నారాయణపేట జిల్లాలో, మక్తల్, సాగునీటి వనరులను కల్పించేందుకు నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరుగుతుందని, ఇందుకోసం ఇటీవల ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర మంత్రులు, అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. ఈ విషయాని ముఖ్యమంత్రి కి చెప్పడం జరిగిందని త్వరలోనే ఈ ప్రజలు శుభవార్త వింటారని చల్లా వంశీచందర్ రెడ్డి తెలిపారు. అలాగే మక్తల్ సంగంబండ రిజర్వాయర్ నిర్వసితులకు అందవలసిన పరిహారం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యేల నేతృత్వంలో ఈ పాలమూరు జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అయన తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ హరి మాట్లాడుతూ ఇది ప్రజల, ప్రజా పాలన ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి ని ఎంపిగా కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆనంతరం కృష్ణ నుండి ప్రారంభమైన పాలమూరు న్యాయయాత్ర హిందూపూర్ లో అంబేద్కర్,పూలే విగ్రహాలకు చల్లా వంశీ చందర్ రెడ్డి పూలమాల వేశారు.అక్కడి నుండి కున్ని, ఆల్లంపల్లి మీదుగా యాత్ర కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్, బాలకృష్ణ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, ఆనంద్ గౌడ్,రవి కుమార్, ఎంపిటిసి లక్ష్మీ నారాయణ,టిపిసిసి అధికార ప్రతినిధి కెశం నాగరాజు గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లే సూరేష్, వీరేంద్ర పాటిల్,సినియార్ నాయకులు,ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆయా మండల అధ్యక్షులు,యువజన అద్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని గాజర గ్రామంలో వైకుంట ధామం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ ఎంపీ ఓ కృష్ణ సర్పంచి కొమ్ము లక్ష్మమ్మ ఎంపీటీసీ కడారి లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు వెంకట్ రెడ్డి మధుకర్ రెడ్డి కడారి వెంకటయ్య గువ్వ శివ శంకర్ కొమ్ము ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరంచుతాండా నూతన గ్రామ పంచాయతీ భావన ప్రారంభం చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబుపేట్** మండలం పరిధిలోని ఊరంచుతాండ గ్రామ పంచాయతీ భవనమును జడ్చర్ల ఎమ్మెల్యే మన జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ లను పట్టించుకోలేదు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య నాయకులు అమ్మాపూర్ మాజీ సర్పంచ్ అంతయ్య బంగ్లా రవీ రఘువీర శర్మ ఉప సర్పంచ్ రాములు నాయక్ నవాజ్ రెడ్డి నీల్య నాయక్ ఎంపీటీసీ తులసి రాం నాయక్ వెంకటేష్ గౌడ్ హజహర్ అలీ కొల్లి నర్సింహులు చిర్ప సత్యం పుట్టి అంజయ్య బంక ఆంజనేయులు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ, ఉపసర్పంచ్ లని సంబంధించిన గ్రామపంచాయతీ సిబ్బంది



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలకేంద్రములోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సర్పంచ్ శ్రీమతి బి.వినీలరాణీకుర్మయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది, సర్పంచ్ %ఉ% ఉపసర్పంచ్ వార్డుసభ్యులు మరియు కోఆప్షన్ మెంబర్స్, గ్రామ పంచాయతీ పాలకుల పదవీకాలం రేపటితో ముగియనుండటంతో వారికీ పంచాయతీ కార్యదర్శి నందకిషోర్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులకు విడ్కోలు సమావేశం నిర్వహించి శాలువాలతో సన్మానించారు వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు డ్రైనేజీలు శానిటేషన్ సంబంధించిన వీధి లైట్లు, మంచినీటి సరఫరా, రోడ్లు డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపర్చడం వంటి పనులు వారి ఆధ్వర్యంలో కరోనా సమయంలో గ్రామ ప్రజలకు అందించిన సేవలు గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల వారిని సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికీ ప్రతినెల శానిటేషన్ కిట్లు అందిస్తున్నే గ్రామాభివృద్ధికి ఆహోర్నిషలు ఓపిక సహనంతో ప్రజలతో మమేకమై చాలా అద్భుతంగా పనిచేయడం జరిగింది, శ్రీరంగాపురం మండల కేంద్రము పరిశుభ్రతలో స్వచ్ఛ్ గ్రామ్ జిల్లా స్థాయి అవార్డును శ్రీరంగాపురం గ్రామ పంచాయతీ కైవసం చేసుకున్నామని గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజా ప్రతినిధులు చేసిన సేవలు నెమరువేస్తూ పంచాయతీ కార్యదర్శి నందకిషోర్ ని మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది వారికీ శాలువాలతో సన్మానించి విడ్కోలు పలికారు యంపిటిసి గూడెం ఎల్లస్వామి, సర్పంచ్ బి.వినీలరాణీకుర్మయ్య, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, వార్డుసభ్యులు, కోఆప్షన్ మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి నందకిషోర్ మరియు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్, మురహరిదొడ్డి గ్రామలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శిలా ఫలకాని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు సర్పంచ్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ రామన్న,గ్రామ సర్పంచ్ తాయమ్మ, దేవేంద్రప్ప,ఉప సర్పంచ్తిమ్మప్ప, ఎంపిటిసి సుగుమ్మ, పంచాయతీ కార్యదర్శి రూప, మల్లేష్, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, రాకేష్,దేవప్ప, బాలరాజు,వెంకటప్ప, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ వీడ్కోలు సమావేశం



**నర్వ మేజర్ న్యూస్ :** రేపటితో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో బుధవారం రోజు నర్వ మండల పరిధిలోని కల్వాల్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ మహేశ్వర్ రెడ్డి కి మరియు ఉప సర్పంచ్ అంపయ్యా మరియు వార్డు మెంబర్స్ కు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నా గ్రామానికి చేసిన అభివృద్ధి పనులను చేసే బాధ్యత నాపై ఉంది కాబట్టి నా కర్తవ్యాన్ని నిర్వర్తించానని అన్నారు. అదేవిధంగా అతిథులుగా హాజరైన మండల నాయకులు మరియు ఇతర గ్రామాల పెద్దలను కూడా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లోకేష్, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మండ్ల చిన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బి ఆంజనేయులు, జయప్ప, విజయ్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్స్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు అందరూ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను స్టేట్ టీం ఆకస్మిక తనిఖీ



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ మోతి. మండలం లోని ఎర్రవెల్లి 1, షేక్ పల్లి 1 అంగన్వాడీ కేంద్రాల ను స్టేట్ టీమ్ సందర్శించడం జరిగింది. టీమ్ సభ్యులు అంగన్వాడీ కేంద్రంలో జరిగే కార్యక్రమాలను నిశితంగా పరిశీలించారు.ప్రీ స్కూల్ కార్యక్రమాలను గమనిం చారు. పిల్లలతో ముచ్చటించారు.గర్భిణీ,బలింతలతో ఫుడ్ మెనూ గురించి,వారి ఆరోగ్య స్థితి గురించి ఆరా తీశారు. ఎత్తుకి తగ్గ బరువు లేని పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి వారి పిల్లల ఆరోగ్య స్థితి గురించి తెలియచేశారు. పిల్లల ఎత్తులు,బరువులు పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో సరుకుల వివరాలను పరిశీలించారు.ఈ టీమ్ లో మహిళా శిశు సంక్షేమశాఖ హైదరాబాద్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మోతి వున్నారు. ఈ కార్యక్రమం లో %జణూూ% సుజాత , సూపర్వైజర్ సంధ్య,పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ సురేష్,%బూఖీ% బ్లాక్ కోఆర్డినేటర్ వినోద్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కోదండరాంపై కేసీఆర్ కుట్ర
### - టీజేఎస్ అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు



**గద్వాల మేజర్ న్యూస్:** కోదండరాం పై కేసీఆర్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని.. సబ్బండ వర్గాల ప్రజలు తమ ఇటుతో బుద్ధి చెప్పినా తీరు మారలేదని టీజేఎస్ అఖిలపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. కోదండరాంపై కెసిఆర్ నీచ రాజకీయాల నిరసిస్తూ తెలంగాణ తెలంగాణ జన సమితి రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ జన సమితిపార్టీ కార్యాలయం నుండి అమరవీరుల స్తూపం వరకు వెళ్లి అమరులకు శ్రద్ధాంజలి ఘటించి కృష్ణవేణి చౌక్ లో అఖిల పక్ష, ప్రజా సంఘ నాయకులను కలుపుకొని తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లాకన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోదండరాం సార్ నాయకత్వం వర్ధిల్లాలని, కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జోగులాంబ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్, తెలంగాణ జన సమితి యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మహబూబ్ పాషా, మధు, రాజు, ఇస్మాయిల్, వివిధ మండల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఐటీయు క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం సీఐటీయు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటాలు చేస్తూ సీపీఎం, సీఐటీయు సంస్థలు ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయని ఆయన ప్రశంసించారు. సీఐటీయు చేసే మంచి కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సీఐటీయు అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, మండ్ల బాలస్వామి, డి.కురుమయ్య, సునీత, గట్టయ్య, డి.బాలరాజు, నాయకులు నక్క రాములు, గోపాల్ యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎం.బాయిల్, శ్రీను, జోహెబ్,చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహం ఏర్పాటు చేయుటకై మాజీ జెడ్పీటిసి విరాళం



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకై తన వంతు సహాయంగా దేవరకద్ర మాజీ జెడ్పీటిసి లక్ష్మీకాంత్ రెడ్డి అక్షరాల పదివేల రూపాయలు చందా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి కాంత్ రెడ్డిని గోపన్ పల్లి చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే సత్ఫలితాలను అందిస్తాం

- సర్పంచుల వీడ్కోలు సమావేశంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్
- ఎన్నో ఒడిదుడుగులను అధిగమించి సర్పంచ్ పదవులను లాక్కొచ్చాము : వివిధ గ్రామాల సర్పంచులు
- గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి బాగా జరిగింది : వాయిల్‌కుంట తండా సర్పంచ్ గుడిబండ గోపి నాయక్
- సర్పంచులకు వీడ్కోలు పలికిన పంచాయతీ కార్యదర్శులు





**బాలానగర్ మేజర్‌న్యూస్:** ఎన్నో కష్టనష్టాలకు గురై అనేక ఇబ్బందులతో పరిపాలన చేసిన సర్పంచులకు నేటితో పదవీ కాలం ముగించబోతున్న సందర్భంగా పెద్దయ్యపల్లి గ్రామ శివారులోని రైతు వేదికలో బాలానగర్ మండల పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బాలానగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ ప్రజలు, పాలకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు పొందుతామని రేపటితో సర్పచుల పదవి గడువు ముగిస్తుందని దేశ, రాష్ట్ర రాజకీయాలు చేయవచ్చని కానీ గ్రామ రాజకీయాలు చేయాలంటే ఎంతో ఓపిక కావాలని అన్నారు. గ్రామాల్లో ఆధిపత్య పోరుకు స్వస్తి పలికాలని సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు కలిసి పని చేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రాజకీయాల కోసం వర్గ పోరుకు వ్యక్తిగత దూషణలకు దిగకుండా పార్టీలకు అతీతంగా కలిసి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు. సర్పంచుల పదవీ కాలం ముగిస్తున్న సందర్భంగా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం సిబ్బందికి నెలసరి జీతాలు వెంటనే ఇవ్వాలని కాంట్రాక్ట్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని చెక్కులు ఇచ్చాక మూడు నాలుగు నెలల సమయం పడుతుందని ! దానిని సవరించి ఎప్పటికప్పుడు చెక్కులు పాస్ అయ్యేలా చూడాలని ఐదేళ్లపాటు తమకు సహకరించిన మండల పరిషత్ అధికారులు ఇతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయి.

***సర్పంచ్ గుడిబండ గోపి నాయక్...*** గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామాలు తండాల అభివృద్ధికి పాటుపడ్డారని గ్రామంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వాయిల్ కుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుడిబండ గోపి నాయక్ అన్నారు. సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా తమకు సహకరించిన గత ప్రభుత్వానికి ఇప్పుడు వచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు అధికారులకు మండల నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పదవి ఎన్నో సవాళ్ల మధ్య కొనసాగుతుందని తమకు సహకరించిన గ్రామ ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల సర్పంచులకు ప్రతి ఒక్కరికి పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీఓ విజయ కుమారి, సూపర్డెంట్ రాజశేఖర్ వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ హలీం, ఏపీవో రాజశేఖర్, సర్పంచులు ఇప్పనూరి శంకర్, గోపి నాయక్, నరసింహారెడ్డి, మల్లేష్ యాదవ్, రవి నాయక్, పూలమోని నర్సింలు, రమేష్ నాయక్, మాలతి యాదిరెడ్డి, కొమురమ్మ, నిర్మల ఉమాకాంత్, వాల్యా నాయక్, పిర్యా నాయక్, రాం రెడ్డి, ఖలీల్, ఎంపీటీసీ లింగు నాయక్, పంచాయతీ కార్యదర్శులు, పాండు, బాసు, నరేష్, దశరథ్, వినయ్, విష్ణు వర్ధన్, లోక్‌నాథ్, రాంబాబు, స్రవంతి, అనిల్, అనిత, ప్రీతి, కళ్యాణి, విజయలక్ష్మి, దేవి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ వేద్దాం - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ విధానాలను ప్రతికటిద్దామని.. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ వేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య పిలుపునిచ్చారు. ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె నేపథ్యంలో సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీసులో, యుపిహెచ్ సెంటర్ కావేరమ్మ పేటలో వైద్య అధికారి సమత, ఎస్డబ్ల్యుసి గోడౌన్లో అందజేశారు. సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిచినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. భారత్ వెలిగిపోతోంది.. అచ్చేదిన్ ఆయేగా.. విశ్వగురు.. ఆత్మనిర్భార్ భారత్.. మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలతో ఏమీ ఒరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని,ఇప్పటికీ ఉద్యోగ కల్పన లేదని, నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరిందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయని, ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111 వ స్థానంలో ఉందన్నారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పరం చేస్తుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలను తెగ నమ్ముకున్నదని, ఎన్ఎంపీ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదని , ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను, ప్రవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నదని, అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని,కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని, సమ్మె హక్కులను కాలరాస్తున్నదని, పిఎఫ్.. ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నదని, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదన్నారు. నేనే పద్దంలో జరిగే సమ్మెకు అన్ని ఉద్యోగ రంగ కార్మిక వర్గాలు సంఘీభావం తెలపాలని, సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు భాగి కృష్ణయ్య, ఎండి పాషా, శేఖర్ రెడ్డి, బాలనాగయ్య, ఆశా కార్యకర్తలు సరోజ, బుజ్జి, ఇందిరా, హమాలీలు దశరథం, ఎల్లయ్య, వెంకటేశు, శ్రీను, మాసయ్య, పురుషోత్తం, శ్రీనివాస్, మల్లేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ సుశీల రమేష్ ఆధ్వర్యంలో రాజాపూర్ మండల సర్పంచ్ లకు ఘన సన్మానం



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాలుగా రాజాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీ సర్పంచులుగా ఎన్నికై గ్రామాలను అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకువెళ్లిన సర్పంచుల పదవీకాలం ముగియడంతో బుధవారం రాజాపూర్ గ్రామ సచివాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులను రాజాపూర్ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి వైపు పయనిస్తాయని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఆయా గ్రామపంచాయతీలలో సర్పంచులు చేసిన అభివృద్ధిని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. అంతకుముందు వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాల అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి, ఓటు వేసి గెలిపించిన ఆయా గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లామని ఆయా గ్రామాల సర్పంచులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీపీ సుశీల రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ నర్సింలు, ఎంపీడీవో లక్ష్మీదేవి, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల గంగాధర్ గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేట సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానం



నవాబ్‌పేట మేజర్‌న్యూస్: నవాబ్పేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గోపాల్ గౌడ్ ఉప సర్పంచ్ స్వరూప వార్డు సభ్యులు హజాహర్ అలీ, కొల్లి నర్సింహులు చిర్ప సత్యనారాయణ మల్లెపాగ నర్సింహులు ఫైయాజ్ రాజేష్ లను పంచాయతీ కార్యదర్శి నరేష్ కారోబార్ లక్ష్మయ్య సిబ్బంది రమేష్ నర్సింహులు ఆధ్వర్యంలో పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## నూతన పంచాయతీ భవనం ప్రారంభం



**పానగల్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక సర్పంచ్ మామిళ్ళపల్లి అనిత శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో రాజకీయాలకు తావు లేకుండా గ్రామాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు, తన హాయంలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుకోవటం శుభసూచికమన్నారు, ఐదు సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్ గా ఉపసర్పంచ్‌గా వార్డు సభ్యులుగా పని పనిచేసి పదవి నుండి వైదొలుగుతున్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్యామల హనుమంత్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కేతేపల్లి విష్ణు, ఉప సర్పంచ్ శంకరమ్మ వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య నాయకులు మామిళ్ళపల్లి శ్రీనివాస్ రెడ్డి డబ్బా వెంకటయ్య ఎర్రకుర్మయ్య శ్రీనివాసులు హన్మంతు, పంచాయతీ కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆర్ బి ఎస్ కే వైద్య బృందం పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ విద్యార్థినీలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు, పాఠశాలలో 8,9,10వ తరగతికి సంబందించిన 61మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, వైద్యసిబ్బంది సతీష్, నాగేశ్వరి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ముద్ర ఉన్న బాట్లు చూసి కొనుగోలు చేయాలి
### జిల్లా తూనికలు కొలతల అధికారి సత్యనారాయణ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క కొనుగోలుదారుడు ముద్ర ఉన్న బాట్లు చూసి కొనుగోలు చేసుకోవాలని జిల్లా తూనికలు కొలతల అధికారి సత్యనారాయణ తెలిపారు బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న వారంతపు సంతలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క కొనుగోలుదారుడు తూనికల కొలతల అధికారులు పరిశీలించి ముద్ర వేసిన బాట్లతోనే కొనుగోలు చేసుకోవాలని అప్పుడే వస్తువులు సరైన తూకం వస్తుందని నష్టపోకుండా ఉంటారని తెలిపారు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు బాట్లకు ముద్ర వేయించుకోవాలని అప్పుడే మీరు కొనుగోలుదారునికి వస్తువులు అమ్ముకోవడానికి వీలు ఉంటుందని లేనిచో వ్యాపారస్తులపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు చేపల షాపు కూరగాయలు కారబండి తదితర వ్యాపారస్తులను తనిఖీ నిర్వహించారు ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఆర్ట్ కల్చరర్ హెరిటేజ్ ద్వారా వ్యాసరచన పోటీలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని అప్పంపల్లి, ముచ్చింతల, పేరూరు, కౌకుంట్ల ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఆర్ట్ కల్చరర్ హెరిటేజ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాల నుండి 6 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ మాట్లాడుతూ హెరిటేజ్ గురించి తెలంగాణలో గల పురాతన కట్టడాల గురించి, మరియు మహబూబ్నగర్ జిల్లాలో గల ప్రధానమైన కట్టడాల గురించి, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ జి వెంకట్రాంరెడ్డి, ఎం సత్యం, రిటైర్డ్ ,అప్పంపల్లి జెడ్పిహెచ్ఎస్ జిహెచ్ఎం రవిశంకర్, పేరూరు జడ్.పి.హెచ్.ఎస్ ఎం గోపాల్, కౌకుంట్ల జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నుండి కే. శ్యామ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆ క్రషర్ మిషన్ కు పంచాయతీ అనుమతి ఇవ్వొద్దు అని గ్రామ ప్రజలు రైతుల ఆందోళన





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ ఏర్పాటు కు గ్రామ పంచాయతీ ఎలాంటి అనుమతులు మంజూరు ఇవ్వొద్దు అని గ్రామ ప్రజలు రైతుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ దగ్గర వెళ్లి ఆందోళనకు దిగిన విషయం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.గ్రామ సర్పంచ్ వెంకటేష్ పై గ్రామ ప్రజలు రైతులు పెద్ద ఎత్తున వత్తిడి చేసి అనుమతులు ఇస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఏమి చేయని పరిస్థితి లో సాధారణంగా సమావేశం ఏర్పాటు చేసి వెళ్లి పోయారు. క్రషర్ మిషన్ కు అనుమతి ఇవ్వొద్దు అని గ్రామ పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ కు ఫిర్యాదు లేఖ రాశారు .ఈ కార్యక్రమంలో యంపీటీసీ గోపికృష్ణ షబ్బీర్ అలీ గోపాల్ యాదవ్ రైతులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించిన జిల్లా రవాణాశాఖ అధికారి ఎర్రిస్వామి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్నటువంటి జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో 37వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రి స్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారని వారికి రోడ్డు భద్రత విషయంలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తల పట్ల పలు సూచనలు చేసినట్లు వివరించారు తప్పనిసరిగా టూ వీలర్ పై వెళ్లే వారు హెల్మెట్ వాడాలని దానితోపాటు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎంత అత్యవసరమున్న అతివేగం అవసరం లేదని తెలిపారు రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని దానివల్ల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని దానికి ముఖ్య కారణం అతివేగం అని అన్నారు కావున వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు 30 రోజులపాటు ఈ రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుగుతాయని ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు నవీన్, అనుప్ రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## హలో బీసీ... ఛలో ఢిల్లీ... వాల్ పోస్టర్ విడుదల



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బి .అరవింద్ స్వామి, బీసీ నాయకులతో కలిసి బుధవారం ఛలో ఢిల్లీ గోడపత్రికను విడుదల చేశారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు సంబంధించి చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5,6 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు చీర్ల చందర్, బ్రహ్మాచారి , రవి యాదవ్, అబ్దుల్ ఖాదర్, కదిరే రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయి పాఠశాల 29వ వార్షికోత్సవ వేడుకలు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణ పేట శ్రీసాయి పాఠ శాల 29 వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నారాయణ పెట్ సిటిజన్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థినులు నృత్యాలు ఎంతో అక్కాట్టుకున్నయి ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్దమొత్తంలో కార్యక్రమంలో పాల్గొన్నారు ముఖ్యంగా యు కేజీ పిల్ల అందులో నేహరిక నృత్యం చూపారులను ఎంతగానో అక్కటుకున్నయి కార్యక్రమంలో పేట మున్సిపల్ చైర్మన్ గాందే అనసూయ కౌన్సిలార్లు మల్లేష్ పాఠశాల కరస్పాండెంట్ వత్తుగుండ్ల శేషమ్మ మురళీధర్ పాఠ శాల హెచ్ ఎం బాలాప్ప ,సాయిలిల ఉపాధ్యాయులు హెచ్ నర్సింహ టిచర్లు సుమ ,సుమలత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సేవలు అభినందనీయం
### ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సేవలు అభినందనీయంవంని, రాజాపూర్ మండల ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, రాజపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పదోన్నతిపై వెళు న్న సందర్భంగా రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. అలాగే నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా నియమితులైన గోపాల్ ను ఈ సందర్భంగా సర్పంచ్ బచ్చిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీవాణి, సలోమి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మైనారిటీ పాఠశాలలో బాలల హక్కులు,వారి రక్షణ చట్టాలపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలబాలికలు తప్పనిసరిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ 2006 ప్రకారం బాల్య వివాహం చేయడం నేరమని ప్రోత్సహించిన వారికి 2 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. చైల్డ్ లేబర్ గా 18 సంవత్సరాలలోపు పిల్లలు పని చేయకూడదని అన్నారు. కార్యక్రమంలో భాగంగా భేటీ బచావో భేటీ పడావో నినాదంతో పిల్లలను రక్షిద్దాం పిల్లలను చదివిద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించి, ఆడపిల్లలపై వివక్షత చూపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్ష వైద్య శిబిరం విజయవంతం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఎన్ఆర్ఐ టిరాంచంద్రారెడ్డి ఆర్థిక సాయంతో స్వస్థత క్యాన్సర్ కేర్ అసుపత్రి వైద్య బృదం ఆధ్వర్యంలో మండలంలోని నంది వడ్డెమాన్లో చేపట్టిన ఉచిత క్యాన్సర్ పరీక్ష వైద్య శిబిరం విజయవంతమైనట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి 150 మంది మహిళలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో సమస్య తీవ్రతను బట్టి ఉచితంగా మంద లను అందించడంతో పాటు మెరుగైన వైద్యం అవసరమున్న వారిని హైదరాబాద్ లోని క్యాన్సర్ అనుపత్రికి రెఫర్ చేశారు. వైద్య శిబిరం విజయ వంతం కావడానికి గ్రామ సర్పంచ్ వంగ సుదర్శన్ గౌడ్, జగత్ చంద్రయ్య, గ్రామ యువకులకు సహకారం అందించారని తెలిపారు.

## ఐఎన్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిజినేపల్లి వాసి నియామకం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఐఎన్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిజినేపల్లి గ్రామానికి చెందిన బంగారి పర్వతాలును నియమిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి హౌసీలింద్ర ప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షుడు ఏకే చౌదరి, రాష్ట్ర ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బుద్దారం మురహరీలు బ దవారం ఆయనకు నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఐన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న బంగారి పర్వతాలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం నాగర్ కర్నూల్ జిల్లాలో శక్తివంచన లేకుండా పాటుపడ్డావని అభినందించడంతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్గా నియావ ను చేయటం ద్వారా కాంగ్రెస్ పార్టీ కోసం మరింత ఉత్సహంతో పనిచేస్తానని అన్నారు. బంగారి పర్వతాలను వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక కావడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, ఐన్టీయూసీ నాయకులు శ్రీశైలం, మ్యాతరి సత్యం తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నియామక ప త్రం అందజేసిన వారిలో ఐన్టీయూసీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సాయిబాబా, మహిళా అధ్యకురాలు మన్నే శరణ్య రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోరింగ్ శ్రీనివాసులు తదితరులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయితీలకు కొత్త శోభ
### - మంత్రి జూపల్లి కృష్ణారావు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** బెక్కెం గ్రామం మరియు గడ్డ బస్వాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనాలను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు ప్రారంభించారు ఆయా గ్రామాల సర్పంచ్ లకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీల వల్ల కొత్త శోభ వచ్చిందని తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకు ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అని,కొల్లాపూర్ నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రజా అవసరాల కోసం భవనాలను నిర్మించి గ్రామాల సమగ్ర అభివృద్ధి కొరకు పాటు పడతానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, వైస్ ఎంపిపి పుష్పాలత, సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి, ఈదన్న యాదవ్, గడ్డ బస్వాపుర్ సర్పంచ్ మందడి రాణెమ్మ, బెక్కెం సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ సుగుణమ్మ, మాధవి, జిల్లా మహిళ సమైక్య అధ్యక్షురాలు ఇందిరమ్మ, చిన్నంబావి సర్పంచ్ రంజిత్, మందడి కృష్ణ, గట్టు, ఉమేష్, రాజేష్, శివ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సుల నియామకాలు బీఆర్ఎస్ ఘనత



**వనపర్తి టౌన్ , మేజర్ న్యూస్ :** కేసీఆర్ ప్రభుత్వంలో తుది దశకు చేరుకున్న స్టాఫ్ నర్సుల నియామకాలను తామే చేశామని కాంగ్రెస్ ఆర్భాటంగా నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం అట్టహాసంగా చేపట్టడం విడ్డూరంగా ఉందని మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యసేవలు మరింత అందుబాటులోకి రావాలని కేసీఆర్ ప్రభుత్వం 30 డిసెంబర్ 2023న 5204 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, 22 జూన్ 2023 న 1890 పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్ విడుదల చేసి మొత్తం 7094 స్టాఫ్ నర్సు పోస్టుల నియామకాలకు 2 ఆగస్ట్ 2023న పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఫలితాలు ప్రకటించే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చి ఆగిపోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మేము చేసిన పథకాలకు మంగళహారతులు ఇవ్వకుండా మీరు ఇస్తామన్న 2లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు సాధించిన స్టాఫ్ నర్సుల అందరికీ బీఆర్ఎస్ పార్టీ తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జొహెబ్, చిట్యాల రాము, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 18 లక్షల 79,000

**అలంపూర్ మేజర్ న్యూస్ :** నాడు నిర్వహించిన హుండీ లెక్కింపు లో సమయాభావం వల్ల వాయిదా పడిన శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు ఈ రోజు తేదీ: 31.01.2024 బుధ వారము నాడు నిర్వహించబడనది. ఈ హుండీ లెక్కింపు ద్వారా 18 లక్షల 31వేల 708 ఆదాయం వచ్చింది. అలాగే అన్నదాన సత్రం హుండీ ద్వారా 47 వేల780 ఆదాయం వచ్చినది. మొత్తం కలిపి రూ. 18,79,488-00 ఆదాయం వచ్చినది. ఈ లెక్కింపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా,సహాయ కమీషనర్, జి.శ్రీనివాస రాజు పర్యవేక్షణలో నిర్వహించబడినది.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్,చైర్మన్ చిన్న కృష్ణయ్య. ఉపప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ. ధర్మకర్తల మండలి సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట నారాయణ, సత్యనారాయణ, సత్యన్న, రంగు ధనుంజయ, అలంపూర్ ఎపీజీవిబీ బ్రాంచ్ మేనేజర్, అలాగే స్థానిక, స్థానికేతర భక్తులు, సేవా సంస్థలు పాల్గొన్నారు.

## మల్లురవికి కేబినెట్ హోదా రావడం అభినందనీయం
### - కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శంకరయ్య



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీ, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు గుండ్ల పొట్లపల్లి శంకరయ్య పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని మల్లురవి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినట్లు శంకరయ్య పేర్కొన్నారు. గుండ్లపొట్లపల్లి శివ కుమార్, శ్రీశైలం, రమేష్ తదితరులు ఉన్నారు.

# అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

### - మండల సర్పంచ్లకు సన్మానం - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
### - ప్రత్యేక సర్వసభ్య సమావేశం - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**ఉప్పునుంతల, మేజర్‌న్యూస్:** అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు జాబుతారీగా పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి కొనసాగుతుందని అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు పాఠశాలల్లో టాయిలెట్స్, మంచినీటి సమస్యలు లేకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని విద్యాధికారులకు సూచించారు. సర్పంచ్ లకు చేసినపనులకు బిల్లులు అందకపోతే వాటిని పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వంద పడకల ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ప్రజలకు రాత్రి పగలు డాక్టర్లు అందుబాటులో ఉండి ఎల్లప్పుడూ వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉప్పునుంతల సర్పంచ్ కట్ట సరిత అనంతరెడ్డి కోరగా కచ్చితంగా ఆ సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్కు రిపోర్టు పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం సర్పంచులకు పదవి విరమణ సందర్భంగా అందర్నీ ఆయన సన్మానించారు. అవకాశం ఉంటే మళ్లీ మిరే సర్పంచులుగా పోటీ చేసి అధికారం పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఉప్పర్పల్లి, జప్తిసదగోడు,ఉప్పునుంతల, తాడూర్,కొరటికల్, వెల్టూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరికొన్ని ప్రారంభోత్సవాలను ఆయన చేతుల మీదుగా చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా సబ్ సెంటర్స్, సిఆర్ఆర్ నిధుల ద్వారా బీటి రోడ్స్ శంకుస్థాపనలు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామ పంచాయతీ భవనాలు, ఉప్పునూతల మండల కేంద్రంలోని సుమారు రెండు కోట్లతో సింగల్ విండో భవనం ప్రారంభం ఇలాంటి వాటిని ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, ఎమ్మార్వో తబితారాణి ,పిఆర్డిఈ చంద్రకళ, జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, పిఎసిఎస్ సంఘ అధ్యక్షులు డిసిసిబి మహబూబ్నగర్ డైరెక్టర్ సత్తు భూపాల్ రావు, మహబూబ్నగర్ ఇన్చార్జ్ అధ్యక్షులు కోరమోని వెంకటయ్య, డిసిఓబి మహబూబ్నగర్ సీఈవో లక్ష్మయ్య, డిసిఓ పత్యనాయక్, డిసిఏఓ రఘునాథరావు,ఆయా గ్రామాలఎంపీటీసీ లు , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ, పాటశాల భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి





**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పాటశాల, బవన్నాన్ని మరియు ప్రకృతి వనమును బుధవారం ఉదయం కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి జెడ్పిటిసి రఘుపతి,రెడ్డి మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అభయహస్తం ఆరు గ్యారెంటీలు అర్హులైన వారందరికీ అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఆ తరువాత విద్యార్థుల కోరిక మేరకు విద్యార్థి విద్యార్థినీ లతో తిరుపతిరెడ్డి ఒక ఫోటో దిగారు అనంతరం, కాంగ్రెస్ నాయకులు, తిరుపతి రెడ్డికి శాలువా తో సన్మానించారు. సన్మానించిన వారిలో కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,విజయ్ కుమార్ ,శ్రీనివాస్ రెడ్డి ,బాలు నాగేష్ ,కళ్యాణ్, పురుషోత్తమ్,ఉన్నారు,ఈ కార్యక్రమంలో సంజీవ్, లక్ష్మీ నారాయణ రెడ్డి , మహేందర్ రెడ్డి , యాదగిరి,అడ్వకెట్ జి,రవికుమార్ సర్పంచ్ లావణ్య రాజశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాల్ రాజ్ ఉప సర్పంచ్, బుగ్గమ్మ హన్మంతు,ఎంపిటీసీ కాంత రెడ్డి వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలి
### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమీకృత ఆఫీసుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనం 21000 అమలు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టర్ సీతారామ రావు గారికి సమస్యలతో కూడి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతన కలెక్టరేట్ల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొత్త భవంతులను నిర్మించి ఆధునిక సదుపాయాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి మాత్రం కనీస వేతనాలు అమలు చేయడంలో వివక్షత పాటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 14 మంది సిబ్బందితో నూతన కలెక్టరేట్ పరిశుభ్రంగా ఉంచడం ఎంతవరకు సాధ్యమని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం 7000 రూపాయలు వేతనమిచ్చి కనీసం పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం పదేళ్లు గడిచిపోయిన కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయకపోగా ఆ వ్యవస్థను పెంచి పోషించిందని ఆయన అన్నారు. అందులో భాగంగా నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికైనా కార్మికుల యొక్క కనీస వేతనాలు అమలు అవుతాయా లేదా అని కార్మికులు ప్రశ్నించుకుంటున్నారని ఆయన అన్నారు. కాబట్టి కలెక్టర్ కార్యాలయం సమీకృత ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందికి వెంటనే కనీస వేతనాలు అమలుచేసి ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలివేలమ్మ, భాగ్యమ్మ, సుజాత, కృష్ణవేణి ,ఎల్లమ్మ ,మంజుల ,వెంకటమ్మ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధిలో సర్పంచ్లదే కీలక పాత్ర - ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించి పల్లెలను అభివృద్ధి పర్చడంలో సర్పంచ్లదే కీలక పాత్ర అని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్లు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ. సమావేశపు హాల్లో బుధవారంతో పదవి కాలం ముగిసిన సర్పంచ్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. మం డలంలోని 35 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలకు నిధులు విడుదల చేయడం ద్వారా గ్రామాలను అభివృద్ధి ప థంలోకి తీసుకొచ్చిన ఘనత సర్పంచ్లకే దక్కుతుందన్నారు. ఆసరా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు దళితబంధు, బీసీబంధు, సీఎం రిలీఫ్ ఫం డ్, ఎటసీ వంటి ఎన్నో సంక్షేమ పథకాల ఫలాలను నిజమైన అర్హులకు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. భగీరథ పథకం ద్వారా తాగునీరు, పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి టాక్టర్, డంపింగ్యార్డు, శ్మశానవాటిక, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం ఉన్న సర్పంచ్లుగా చేపట్టడం వల్ల గ్రామస్తులు ఎప్పటికి మర్చిపోరని అన్నారు. అనంతరం పలువురు సర్పంచు తమ అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీఓ రాములు నాయక్, సర్పంచ్లు బాలీశ్వర్, అశోక్, అవంతి. లావణ్యనాగరాజు, అమృత్ రెడ్డి, వంగ సుదర్శన్ గౌడ్, ముదావత్ సాలెమ్మ, ఎంపీటీసీలు ఆంజనేయులు, తిరుపతయ్య, రాదా తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పదవీకాలం ముగిసిన సందర్భంగా సన్మాన కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** జనవరి 31తో తమ పదవీకాలం ముగిసినందున శానాయిపల్లి సర్పంచ్ లక్ష్మి వెంకటస్వామి తనతో పాటు పనిచేసిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు గ్రామపంచాయతీ సెక్రెటరీ కి గ్రామ పెద్దలను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగడానికి గ్రామస్తులు, వార్డ్ మెంబర్లు, ప్రభుత్వాధికారులు కూడా ఎంతో సహకారం అందించారని, వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడు మర్చిపోను అని, పదవి అనంతరం కూడా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. అనంతరం గ్రామస్తుల గ్రామస్తులందరూ కలిసి సర్పంచ్ లక్ష్మి ఆమె భర్త వెంకటస్వామి ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిష్టారం శివకుమార్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామానికి చెందిన కిష్టారం శివకుమార్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నియామక పత్రాన్ని శివకుమార్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు గాను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, యూత్ కాంగ్రెస్ జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు వంశీకి, ఈ పదవి వచ్చేందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు వెంకట్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, గోనెల రమేష్, వనపర్తి రమణ, విక్రం రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యన్నం భూపతిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కి ఘన సన్మానం



**వెల్దండ :** గ్రామ సర్పంచ్ గా పదవి విరమణ పొందుతున్న గ్రామ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డిని ఆయన నివాసంలో బుధవారం యువసేన ఆధ్వర్యంలో. గజ.మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాబోయే రోజులో మరిన్ని ఉన్నతమైన పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు సన్మానించినవారిలో ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ.భూపతి రెడ్డి యువసేన అధ్యక్షులు. నవీన్ రెడ్డి.ఉపాధ్యక్షులుయన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చందు సంయుక్త కార్యదర్శి దాసరి బద్రి కోశాధికారి రాంపురం శ్రీను. రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆర్యవైశ్య సంఘ మండలాధ్యక్షులు. ఉప్పు. ఆంజనేయులు. శశి పాల్ రెడ్డి. తాటికొండ కృష్ణారెడ్డి. వెంకటరమణ రెడ్డి . పుల్లయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణా ముదిరాజు మైనార్టీ సంఘ మండల అధ్యక్షులు. ఎండి రషీద్. మార్కెట్ డైరెక్టర్ రవి నాయక్ కాడు రామ్ నాయక్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర శ్రీను ముదిరాజ్. గుద్దటి నారాయణ. నగేష్ గౌడ్. ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్. మత్స్యకార జిల్లా డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్య. భయ్యా మల్లయ్య. సమీర్ హమ్మద్ షేక్ రామకృష్ణ. తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్వో, ఆర్ఐలను సన్మానించిన అంబేద్కర్ కాలనీ వాసులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** 2023 సంవత్సరానికి గాను శ్రీరంగాపురం మండలం కార్యాలయం లో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు వనపర్తి జిల్లా కలెక్టర్ చే 26 జనవరి రోజున ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీరంగాపురం ఎంఆర్ఓ మరియు ఆర్ఐ ని బహుజన రమేష్ నేతృత్వంలో సన్మానించిన శ్రీ రంగాపురం అంబేద్కర్ కాలనీ వాసులు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కురుమన్న, జె రాములు, జె రమేష్, బి సంపత్, అనంతపురం కురువన్న, కిట్టు మరియు మండల కార్యాలయానికి వచ్చినవారు పాల్గొన్నారు.

## నాగపూర్ వాసికి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ, విరిసిన పేదింటి విద్యా కుసుమం గంధం నాగరాజు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మారుమూల పల్లె దినసరి కూలీ కుటుంబంలో ఉన్న తల్లిదండ్రులకు జన్మించిన గంధం నాగరాజు సరస్వతి పుత్రుడుగా నిత్యం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత చదువులు చదువుకొని కొల్లాపూర్ రాణి ఇంద్రాదేవి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు చరిత్ర అధ్యాపకుడు గా విధులు నిర్వహిస్తూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర సంస్కృతి పురావస్తు శాఖ పీఠం శ్రీశైలం ప్రాంగణం నందు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఎం ఫీల్ పరిశోధన విద్యార్థిగా "కుమ్మెర గట్టు జాతర – నాగర్ కర్నూల్ జిల్లా ఒక పరిశీలన"అంశంపై సమగ్ర సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించడం ద్వారా ఏం ఫీల్ డిగ్రీ పట్టా ను యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ తంగడి కిషన్ రావు చేతులు మీదుగా పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ భూక్య బాబురావు గారి సమక్షంలో బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గంధం నాగరాజు మాట్లాడుతూ " కుమ్మెర గట్టు జాతర – నాగర్కర్నూల్ జిల్లా,ఒక పరిశీలన" అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసానికి మాస్టర్ డిగ్రీ పట్టాను లభించినట్లు తెలిపారు. "మన ఊరు – మన చరిత్ర" లో భాగంగా కుమ్మెర గట్టు ను కుమారగిరి పట్టణం గా పిలిచేవారని ఆనాటి నుండి నేటి వరకు గ్రామీణ సంస్కృతిలో భాగంగా దేవునికి మనిషికి మధ్యన ఉన్న సంబంధం దైవభక్తి మానవ మనుగడ గ్రామీణ ఆచార సంప్రదాయాలు సబ్బండ వర్గాల సంస్కృతి తదితర అంశాలపై సమగ్ర పరిశోధనకు చేసి నేటి తరానికి తెలియజేయవలసిన సంస్కృతి సాంప్రదాయాలపై విస్తారంగా సమగ్రంగా సంపూర్ణంగా పరిశోధన పూర్తిచేసి తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర సంస్కృతి పురావస్తు శాస్త్ర పీఠం కు సమర్పించడం జరిగిందన్నారు అందువలన ఏం ఫీల్ పట్టాను అందించిన వైస్ ఛాన్సర్ తంగిడి కిషన్ రావు, రిజిస్టర్ బట్టు రమేష్, చరిత్ర సంస్కృతి పురావస్తు శాఖ పీఠాధిపతి ముసుగు శ్రీనివాస్ రావు, అధ్యాపకులు శోభన్ బాబు, యూనివర్సిటీ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాణి ఇంద్రాదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు మరియు అధ్యాపకులు బి రవి, ఆలయ పూజారులు మల్లయ్య ఎల్ రఘు గ్రామస్తులు పల్లె నరసింహ తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గీతారెడ్డి ,ప్రతాప్ రెడ్డి, తదితరులు అవార్డు గ్రహీతను అభినందించారు.

## అలంపూరు మాంటిస్సోరి పాఠశాలలో అమర వీరుల దినోత్సవ వేడుకలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనేకమంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొంతమంది విద్యార్థులు దేశం కోసం ప్రాణాలర్పించిన వీర అమరుల గురించి ప్రసంగాలు, నినాదాలు ద్వారా వివరించారు. దేశం కోసం జరిగిన ఉద్యమాలను చక్కని స్కిట్ల ద్వారా కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. అమరులైనటువంటి వీరుల త్యాగాలను పాటల ద్వారా ప్రదర్శించారు. అనేకమంది విద్యార్థిని విద్యార్థులు అమరవీరుల వేషధారణలతో ఏకపాత్రాభినయాలను ప్రదర్శించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలను, ఉద్యమాలు అనేక మంది విద్యార్థులు కళ్లకు కట్టినట్లు కనబరిచారు. ఈ కార్యక్రమంలో తేరిమిట్టిమే అనే హిందీ పాట ఎంతో అద్భుతంగా అందరిని ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులలో వాస్తవంగా ఈరోజు యొక్క ప్రాముఖ్యతను మరియు విలువలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. ఎన్. వి. రవి ప్రకాశ్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎంతోమంది వీరుల ఫలితంగా వచ్చిందని ప్రతి సంఘటన హృదయాలను కదిలించే విధంగా ఉన్నాయని వీరమరణం పొందిన అమరవీరుల త్యాగాలు కొనియాడదగినవని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం విజయవంతంగా చేయడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో సూపర్ మార్కెట్‌ను సందర్శించిన మల్దకల్ ఉన్నత పాఠశాల విద్యార్థి,విద్యార్థులు




**ఐజ మేజర్ న్యూస్ :** ప్రస్తుత నిత్యావసర మార్కెట్లో వ్యాపార లాభాలు, డిస్కౌంట్లు బార్కోడ్ సిస్టం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు మల్దకల్ మండల కేంద్ర జెడ్పిహెచ్ఎస్ పాఠశాల బాలురు, బాలికల కు అవగాహన కల్పించేందుకు బుధవారం అయిజ పట్టణంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో నడుస్తున్న సూపర్ మార్కెట్ ను సందర్శించారు. కిరాణా దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల వైపు పరుగులు తీస్తున్న నిత్యావసర వస్తువుల విక్రయంలో నూతన పోకడలు విద్యార్థి స్థాయి నుంచే అర్థం చేసుకునేందుకు వారికి మార్కెట్, డిస్కౌంట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఒకేషనల్ టీచర్ శిరీష ఆధ్వర్యంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యు సురేష్ ఇన్చార్జి క్రాంతి కుమార్ సూచనల మేరకు ఉపాధ్యాయులు షకీల్, సుంకన్న, బ్యూటీషియెన్ ఇన్స్ట్రక్టర్ కవిత తదితరుల నేతృత్వంలో విద్యార్థులు సూపర్ మార్కెట్లో కలియ తిరుగుతూ వారికున్న సందేహాలను విడమర్చి చెబుతూ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి సిబ్బంది భక్త ప్రహ్లాద్, రాజు భూమిక, నిర్మల, శిరీష, సుజాత, అమర్ లు వారికి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా %ూాజూ% చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే ప్ర ప్రథమంగా అయిజ సింగిల్ విండో ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల నాణ్యమైన నిత్యావసర సరుకులు అది కూడా బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకే అందించి ఇటు రైతులను అటు మా సహకార సంఘానికి సంబంధంలేని వినియోగదారులకు కూడా మేలు చేసేందుకే ఇటువంటి సేవా దృక్పథంతో కూడిన వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా క్రిమిసంహారక మందులను బ్రాండెడ్ వస్తువులను తక్కువ రేటుకు విక్రయించి ఈ ప్రాంత రైతుల మన్ననను పొందిన విషయాన్ని విద్యార్థులకు వివరించారు.

## మండల స్థాయిలో హరిజనవాడ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఉపాధ్యాయులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని నడిగడ్డ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి జిల్లాస్థాయి పోటీలలో అల్లంపూర్ జడ్పీహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాల విద్యార్థిని లేఖన మొదటి బహుమతి, న్యూ ప్లాట్స్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి కైలాసులు రెండవ బహుమతి గెలుపొందారని హరిజనవాడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి నాగరాజు, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బషీర్ అహ్మద్ లు తెలిపారు. మండల స్థాయి నుంచి నాలుగు పాఠశాలలు పోటీలలో పాల్గొనగా రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు గెలుపొందడం చాలా అభినందనీయమని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజలు విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని అభ్యసన ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు గెలుపొందారని వారు తెలిపారు.

## ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి.మల్లు రవికి ఘన స్వాగతం..



**వెల్దండ :** ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన మల్లు రవికి వెల్లడం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాసింగ్ తో కలిసి మలురవి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. మండల పార్టీ కార్యకర్తలు మల్లు రవికి శాలువాలు కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మండలం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపి అభ్యర్థిగా పోటీ చేసే యోచనలో ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గతంలో చేసిన అనుభవం 2019 ఎన్నికల్లో ఓడిపోయి ప్రజల మధ్యలో ఉన్నానని పార్టీ మరోసారి అవకాశం ఇస్తే ఎంపీ బరిలో నిలిచి తప్పనిసరిగా విజయం సాధిస్తానని ఆయన అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలజి సింగ్. స్థానిక సర్పంచ్ భూపతిరెడ్డిని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి తమ సత్తాను చాటుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ . కిసాన్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

**అలంపూర్ మేజర్ న్యూస్:** మంగళవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతనంగా బదిలీ అయిన ఎస్ఐ నాగరాజు బుధవారం రోజు అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. అంతకుముందు అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయాల విశిష్టతల గురించి అర్చకులు ఎస్సై కు వివరించారు.

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ నూతన ఎస్ హెచ్ఓ గా కే.మురళి బాధ్యతలు బుధవారం తీసుకున్నారు. ఇంతకు ముందు వనపర్తి జిల్లా మదనాపురం పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై మరికల్ కు రావడం జరిగింది. ఇంతకు ముందు ఎస్ హెచ్ఓ గా విధులు నిర్వర్తించిన ఎస్సై సీహెచ్ హరిప్రసాద్ రెడ్డి నారాయణపేట ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కే.మురళి మాట్లాడుతూ మరికల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలు సంరక్షించడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అత్యవసర సమయంలో ప్రజలు పోలీసులను సంప్రదించాలని కోరారు.

**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** వనపర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నాగభూషణ రావు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న సిఐ మహేశ్వర రావు హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో దేవరకొండలో విధులు నిర్వహిస్తున్న నాగభూషణ రావు సీఐగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు.

**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి. చంద్రశేఖర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకుముందు మహబూబ్ నగర్ జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్లో సిఐ గా విధులు నిర్వర్తించి బదిలీపై మక్తల్ సిఐగా రావడం జరిగింది. ఇంతకుముందు మక్తల్ సీఐగా ఉన్న రామ్ లాల్ ఐజిపి ఆఫీసుకు బదిలీ అయ్యారు. మక్తల్ నూతన సిఐ గా పదవి బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ని పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మక్తల్ సిఐ మాట్లాడుతూ%ొ% మక్తల్ ప్రజలకు అందుబాటులో ఉంటు శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు.

**వెల్దండ :** నూతన ఎస్సైగా మోతల రవి నియామకమయ్యారు. వెల్దండలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీను .బదిలీపై జోగులాంబ గద్వాల జిల్లాకు వెళ్లగా వెల్దండ సర్కిల్ పరిధిలోని చారకొండ. ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న మోతాల రవి. వెల్దండ ఎస్సైగా బదిలీ అయ్యారు. మో తల రవి బుదవారం వెల్దండ ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## జడ్చర్ల నూతన రూరల్ సీఐ నాగార్జున గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన నాగార్జున గౌడ్ ను గురువారం కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు గుండ్లపుల్లపల్లి శంకరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సీఐ నాగార్జున గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శంకరయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోస్గి మల్లేష్, శివ కుమార్, రమేష్, నర్సిములు, మహిళా ఉపాధ్యక్షులు సుశీల, రాంసింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** బుధవారం రోజు అల్లంపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఏ నాగరాజును అల్లంపూర్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఎస్సైను అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజల ఆధారాభిమానాలతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్లన్న, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మామిడి సామెల్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా దళిత క్రిస్టియన్ దండోరా అధ్యక్షునిగా మామిడి సామెల్ ని జాతీయ అధ్యక్షులు గాలి వినోద్ కుమార్ మాదిగ నియామకం అయ్యారు . మామిడి సామెల్ కు నియామ కవత్రాన్ని జాతీయ అధ్యక్షుడు గాలి వినోద్ అందించారు. ఈ సందర్భంగా మామిడి సామెల్ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతతో పని చేస్తానన్నారు. దళిత క్రిస్టియన్ దండోరా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. దళిత క్రిస్టియన్ దండోరా జాతీయ నాయకులు గాలి వినోద్ కుమార్ మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి నరసింహులు సిరిసినోళ్ల బాలరాజు, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నీ కిరణం షాపులో దొంగతనానికి పాల్పడ్డ పిచ్చిగుంట్ల వెంకటేష్ కు మూడు సంవత్సరాలు కఠిన గార శిక్ష 1000 రూపాయలు జరిమాన అడిషనల్ న్యాయమూర్తి వై జానకి శిక్ష విధించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు కోర్టు కానిస్టేబుల్ రమేష్ నాయక్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గోపాలపేట గ్రామానికి చెందిన వల్లేపు శ్రీనివాసులు కిరాణం షాపులో 8 2 2003 రోజు పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన పిచ్చుగుంట్ల వెంకటేష్ దొంగతనానికి పాల్పడగా అప్పట్లో బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని కోర్టులో హాజరు పరిచారు కోర్టు కానిస్టేబుల్ రమేష్ నాయక్ సాయంతో ఏపీపీ సి సునీత కోర్టులో వాదనలు వినిపించగా సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి వై జానకి నిందితుడికి మూడు సంవత్సరాలు కట్టిన గార శిక్ష 1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు.

## చింతలయ్య మరణం చాలా బాధాకరంబీజడ్పిటిసి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలంలోని కంబాలాపూర్ గ్రామ ఎంపీటీసీ ఎల్లస్వామి నాన్న గారైన చింతలయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి అనంతరం మాట్లాడుతూ వారు లేని లోటు చాలా బాధాకరం అన్న శ్రీ రంగపుర్ జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ .వారితో పాటు శ్రీ రంగాపూర్ మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి శ్రీరంగాపూర్ టాన్ అధ్యక్షుడు బి. గోవింద్, మదిలేటి,. శీను ఎలక్ట్రానిక్, వెంకటాపూర్ శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు నగరాల చందు కమలాపురం రమేష్, శ్రీకాంత్ యాదవ్, కుమ్మరి సురేష్, పాల్గొన్నారు.

## ప్రొ గిరిజ మంగతాయారు సేవలు మరువలేనివి - ఉపకులపతి లక్ష్మి కాంత్ రాథోడ్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం పి యూ లో లైబ్రరీ ఆడిటోరియం లో ప్రొ గిరిజ రిటైర్మెంట్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పియువిసి హాజరై మాట్లాడుతూ, గిరిజ వివిధ హోదాలలో ఎంతో నిజాయితీ గా నిక్కచ్చిగా పని చేశారాని, వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని, రిజిస్ట్రార్ గా పలు నిర్ణయాలు తీసుకొని యూనివర్సిటీ అభివృద్ధి కి ఉపయోగ పడ్డారని అన్నారు. ప్రొ గిరిజ మాట్లాడుతూ, అందరికి ధన్యవాదములు చెపుతూ, తన ఉన్నతికి భర్త సుబ్బారావు కుటుంబ సభ్యులు ఎంతగానో తోడు పడ్డారని, యూనివర్సిటీ లో అందరూ సహకరించారని అన్నారు. కార్యక్రమం లో ఆడిట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, వివద డిపార్ట్మెంట్ ఎచ్ ఓ దో ఎడ్ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామం లో దంసింగ్ తాండకు చెందిన పుల్య నాయక్ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తక్షణమే స్పందించి, మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపి, మేఘన్న చేయూత క్రింద రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను చిన్న మందడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ డి.శ్రీనివాస్ యాదవ్, చికిరి చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, వాకిటి రవి, జె.బాలకృష్ణ యాదవ్, కె.సురేష్ గౌడ్ , గోవింద్ యాదవ్, ఎస్.మన్యం, ఎం. శేఖర్, జె.శంకర్ యాదవ్, కె.నరసింహారెడ్డి, కొమ్ము మల్లికార్జున్‌లు పరామర్శించి, నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలాఅండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలో కొమ్ము చిట్టెమ్మ (40)



మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపి, దహన సంస్కారాల నిమిత్తం చైర్మన్ టైలర్ రవి ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ వెంకట స్వామి రూ.5వేలు, మాజి జెడ్పిటిసి వెంకట స్వామి రూ.5వేలు అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సింగల్ విండో డైరెక్టర్ నరేష్, మాజీ ఎంపీటీసీ బుచ్చన్న, వార్డ్ నెంబర్లు రామాంజనేయులు, గొడుగు రాజు, గొల్ల ఉషన్న, దేవేందర్, రాజశేఖర్, హనుమంతు, టిఎంఆర్ నాయకులు రాఘవేందర్, జావేద్, అమీన్, సాయిబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గద్దర్ సంస్మరణ సభ కరపత్రాలు విడుదల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభ కరపత్రాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. వచ్చేనెల 26న పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంస్మరణ సభ జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమానికి కమిటీ అధ్యక్షులు గోపాల్, సభ అధ్యక్షులు పర్షపాకుల శేఖర్, ఉపాధ్యక్షులు మరదకు సైదులు యాదవ్, కార్యదర్శి మాలిక్, సహాయ కార్యదర్శి ఎస్డి అబ్దుల్ ఎన్నుకోవడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి, కరణ్, జాన్సీ, లలిత, కేశవులు, నరేందర్, పడకండి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వంశీ పాదయాత్రలో పాల్గొన్న వత్తుగుండ్ల గ్రామ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పార్లెమెంటు సభ్యుడు వంశిచందర్ రెడ్డి మక్తల్ నియోజిక వర్గంలో బుధవారం మాగనుర్ నుండి కృష్ణ వరకు పాదయాత్రలో దామరగిద్ద మండలంలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనేత విజయ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్ల ముదిరాజ్ నాయకుడు మ్యాకలి హన్మంతు అనందు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
1 ఫిబ్రవరి 2024

## డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులైన వారికి అందేలా సర్వే



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్ పేట మండలం పరిధిలోని తీగలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మల్లికార్జున రావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీగలపల్లి గ్రామానికి చెందిన పేద ప్రజలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు వెళ్లి వారి ఆర్థిక స్థోమతను బట్టి ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ విష్ణు ప్రియ గిర్దావారు కిరణ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ అమీర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కృష్ణ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అభయహస్తం ఆరు గ్యారెంటీలు అర్హులైన వారందరికీ అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య ఎమ్మెల్యే కు శాలువా పూలమాలలతో సన్మానించారు. ఎంపిపి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్, పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి,ఎంపిపి పూర్ణిమ వెంకట్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ వెంకటరెడ్డి,సోమ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, సుదర్శన్, తిప్పయ్య, దత్తు, శివరాం రెడ్డి, వెంకటేష్, తాయప్ప, వార్డు సభ్యులు జ్యోతి, రాజేశ్వరి, మల్లికార్జున్, లక్ష్మి ,తాయప్ప,జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న హను మాన్ గడ్డతాండలో నూతనం గా నిర్మించిన గ్రామపంచా యతీ భవనాన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రతి గిరిజన తండాను అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి బాయి, ఎంపీపీ శశికళ భీ0 రెడ్డి ,జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ మహేందర్ నాయక్, తాసిల్దార్ భరత్ గౌడ్, ఎంపీడీవో జయరాం, హనుమాన్ గడ్డ తాండ గ్రామ పెద్దపుల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వింజమూరు మాజీ సర్పంచ్ రాజు నాయక్, రవి నాయక్, విట్టల నాయక్ ,రామస్వామి, రాము నాయక్, స0గనోని పల్లి యాదయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**బాలానగర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దరేవల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు ఆది రమణారెడ్డి, టిపిసిసి ప్రతినిధి దత్తాత్రేయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సాదు వెంకటరెడ్డి, రఫిక్, మోహన్ నాయక్, శ్రీనాథ్, లక్ష్మణ్ నాయక్, యాదయ్య, విక్రమ్, గ్రామ సర్పంచ్ నర్మదా లింగారెడ్డి వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువులో వెనకబడకూడదు - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువులో వెనకబడకూడదు మిగతా వాళ్ళందరితో కూడా సమాన సదుపాయాలు వాళ్లకు ఉండాలనే ఉద్దేశంతో ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విద్యా యాత్ర లో భాగంగా బుధవారం మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల, గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. హైదరాబాద్ లాంటి మహా నగరాల మాదిరిగా అంత సదుపాయాలు ఇక్కడ ఉండవని, సదుపాయాలు లేక మన విద్యార్థులు వెనుక పడకూడదు అన్న ఉద్దేశంతో దేశంలో ఎవ్వరికీ లేని సదుపాయాన్ని మీకు కల్పిస్తున్నా అని ఆయన చెప్పారు. అంతకు ముందు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉపయోగించే విధానాన్ని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు స్వయంగా ఎమ్మెల్యే గారే వివరించారు. ఈ రోజు మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మరియు పోలీసు లైన్ విద్యార్థులకు సుమారు 260 విద్యార్థులకు, గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో 257 మంది విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ (గణితం, సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్) తల్లిదండ్రులతో కలిసి ఉచితంగా అందించారు. చిన్నారుల చేత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఎం బాసిత్, కౌన్సిలర్ రషీద్, గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర చారి, దుంకుడు శ్రీనివాస్, ఎంఇఓ జయశ్రీ, గంజి శ్రీనివాస్, పాఠశాల, రాంనగర్, మార్కెట్ లైన్, ముమ్మినివాడి, కుమ్మరి వాడి, టిడిగుట్ట, వీరన్న పేట, మదీనా మజీద్, పాఠశాల ల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో యానివర్స్ డే వేడుకలు నిర్వహించారు ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో వసతులు సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తెలిపారు విద్యార్థులు చేదు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు సమయపాలన కార్యదీక్షత వంటి మంచి లక్షణాలు అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశించారు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజీవన్ కుమార్ సర్పంచ్ రాధిక వెంకటరెడ్డి ఎంపిటిసి మహమ్మద్ గౌస్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య. వార్డు సభ్యులు ఉస్మాన్ పర్వతాలు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** బాల బ్రహ్మేశ్వర స్వామి శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో బుధవారం రోజు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముందుగా స్వామివారి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అలంపూర్ పట్టణంలో శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయంలో బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా ఆహ్వాన పత్రికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్ని కృష్ణయ్య నాయుడు ఆల యువకులందరూ కుమార్ ధర్మకర్తలు వెంకటనారాయణ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి ,రఘు రుక్మొద్దీన్ ఇంతియాజ్ ,దితరులు పాల్గొన్నారు.

## సీఎం చేతుల మీదుగా నూతన స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు నియామక పత్రాలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు జిల్లా నుండి ఎంపికైన 308 మందితో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ లు బుధవారం మహబూబ్ నగర్ నుండి హైదరాబాద్ వెళ్లారు. హైదరాబాదులో ని ఎల్ బి స్టేడియం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లాలో ఎంపికైన 308 మంది స్టాఫ్ నర్స్ లకు నియామక పత్రాలను అందజేయనున్నారని డి ఎం హెచ్ ఓ డాక్టర్ కృష్ణ తెలిపారు. ఇందుకు గాను జిల్లా నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వైద్య ఆరోగ్యశాఖ తరఫున జిల్లా యంత్రాంగం 7 బస్సులను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.

## స్టాఫ్ నర్సులు బయలుదేరిన బస్సును ప్రారభించిన కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా లో ఎంపికైన 107 మంది స్టాఫ్ నర్స్ లకు (నర్సింగ్ ఆఫీసర్స్ కి) నియామక పత్రాలు అందజేస్తున్న సందర్భంగా జిల్లా నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాఫ్ నర్సులు బయలుదేరే బస్సు ను జిల్లా కలెక్టర్ బి ఏం సంతోష్, రెవిన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ లు జెండా ఊపి ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో మొత్తం 107 మంది స్టాఫ్ నర్స్ (నర్సింగ్ ఆఫీసర్స్) గా ఎంపికైనారని వీరందరికీ బుధవారం మధ్యాహ్నము మూడు గంటలకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందజేస్తున్నారని తెలిపారు. జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి ఉదయం, మూడు (3) ప్రత్యేక బస్సుల్లో స్టాఫ్ నర్స్ అందరిని హైదరాబాద్ కి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికళ, అంబంధిత అధికారులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903